# 18న ఐనాక్స్ విండ్ ఐపీఓ

## 20న ముగింపు

- ప్రైస్‌బాండ్ రూ.315–రూ.325




ముంబై: విండ్ విద్యుత్తుకు సంబంధించిన సర్వీసు లందజేసే ఐనాక్స్ విండ్ సంస్థ ఐపీఓ(ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్) ఈ నెల 18న ఆరంభం కాబోతోంది. ఈ నెల 20న ముగిసే ఈ ఐపీఓ ద్వారా రూ.700 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఐపీఓకు ప్రైస్‌బ్యాండ్‌గా రూ.315–325 ధరలను నిర్ణయించామని గుజరాత్ ఫ్లోరో కెమికల్స్ డైరెక్టర్ దీపక్ ఆషర్ చెప్పారు. రూ.700 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లతో పాటు ఐనాక్స్ విండ్ ప్రమోటర్, గుజరాత్ ఫ్లోరోకెమికల్స్‌కు ఉన్న 5 శాతం వాటాను (కోటి ఈక్విటీ షేర్లు) ఆఫర్ ఫర్ సేల్(ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయించనున్నామని, ఈ ఓఎఫ్ఎస్ ద్వారా రూ.300 కోట్లు సమీకరించాలని భావిస్తున్నామని తెలిపారు. షేర్ ముఖ విలువ రూ.10 అని కనిష్ఠంగా 45 షేర్లకు బిడ్‌లు దాఖలు చేయాలని పేర్కొన్నారు. కంపెనీ విస్తరణకు, దీర్ఘకాల మూలధన అవసరాలు, తమ అనుబంధ సంస్థ ఐనాక్స్ విండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్‌లో పెట్టుబడులకు ఈ ఐపీఓ నిధులను వినియోగిస్తామని పేర్కొన్నారు.